Hon'ble **Navin Mittal** Commissioner of Collegiate Education Telangana presenting Jignasa 2021- 22 Award to S.R.R.G.A.S.C, Karimnagar






# Four NCC cadets from SRR college selected for RD camp New Delhi

**CORRESPONDENT**
**Karimnagar**
**-Telangana Capital:**

Four National Cadet Corps (NCC) from the prestigious SRR government Arts and Science college in Karimnagar town have been selected to participate in the Republic Day parade in New Delhi.Four cadets viz Madikonda Harsha vardhan, K Prashanth, G Anusha and D Pravalika have been selected from the college to participate in RD camp. Cadets Harshavardhan, K Prashanth and D Pravalika would participate in the parade at Rajpath before president Ramnath Kovid and other dignitaries. G Anusha was selected at Flag area.Cadet





Prashanth would represent the NCC contingent from Telangana and Andhra Pradesh state and carry the placard during the parade.

For the first time in the history of SRR college, four cadets have been selected for the RD camp parade in New Delhi. On this occasion, college principal K Ramakrishna congratulated the cadets for bringing reputation to the college.NCC officer Lt P Raju was also all praise for his cadets for selection to the RD camp at national level. Vice principal M Hima Bindhu and other faculty members appreciated the cadets.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
జిల్లా వార్తలు
5
మంగళవారం 25 జనవరి 2022



# గణతంత్ర దినోత్సవ శిబిరానికి ఎస్సారార్ ఎన్‌సీసీ కెడెట్లు

గణేశ్‌నగర్, జనవరి 24: నగరంలోని ఎస్సారార్ కళాశాలలో డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న ఎన్‌సీసీ కెడెట్లు హర్షవర్ధన్, ప్రశాంత్, ప్రవళిక, అనూషలు ఢిల్లీలోని గణతంత్ర దినోత్సవ శిబిరానికి ఎంపికయ్యారు. రాజ్‌పత్‌లో రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్, ఇతర ప్రముఖుల ముందు కవాతు చేసే అవకాశం పొందారు. ప్రశాంత్, హర్షవర్ధన్, ప్రవళికలు రాజ్‌పత్‌కు ఎంపికయ్యారు. కెడెట్ ప్రశాంత్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్‌సీసీ డైరెక్టరేట్‌కు సంబంధించి ఫ్లకార్డు పట్టుకొని ముందుకు నడిపించే ప్రతినిధిగా ఎంపికయ్యాడు.



ఎంపికైన ఎస్సారార్ ఎన్‌సీసీ కెడెట్లు

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సారార్ చరిత్రలో ఒకేసారి నలుగురు ఎన్‌సీసీ కెడెట్లు జాతీయస్థాయిలో గణతంత్ర దినోత్సవ శిబిరానికి ఎంపిక కావడం ఆనందంగా ఉందని అన్నారు. కళాశాల కీర్తిని దేశ వ్యాప్తంగా చేసినందుకు కేడెట్లను అభినందించారు. కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ పర్లపల్లి రాజు మాట్లాడుతూ కళాశాల నుంచి నలుగురు కెడెట్లు గణతంత్ర దినోత్సవ జాతీయ శిబిరానికి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సరోజ్‌కమార్ మాటి, పరిపాలనాధికారి కల్నల్ అజయ్ కుమార్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం హిమబిందు, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఓదెలు కుమార్, మల్లారెడ్డి, భిక్షపతి, ముత్తన్న, కిషోర్, అర్చన, బోధనేతర సిబ్బంది కెడెట్లను అభినందించారు.

ఈనాడు
epaper.eenadu.net

# బాడీబిల్డింగ్ పోటీల్లో ప్రథమ స్థానం

**కరీంనగర్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే:** తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హనుమాన్ వ్యాయామశాలలో నిర్వహించిన ఓపెన్ కాంపిటీషన్ 21 ఏళ్ల విభాగంలో ఎస్.ఆర్.ఆర్ కళాశాల విద్యార్థి పి.రాఘవేంద్ర ప్రథమ స్థానం సాధించాడు. కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న పి.రాఘవేంద్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రతిభ చాటి ఫిబ్రవరి 21, 22న పుదుచ్చేరిలో నిర్వహిస్తున్న జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. రాఘవేంద్రను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణ, పీడీ ఎస్.నాగేశ్వర్‌రావు, అధ్యాపకులు అభినందించారు.



రాఘవేంద్ర

Date : 01/02/2022 EditionName : TELANGANA PageNo :